# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 38 | వరంగల్ | శుక్రవారం, 17 అక్టోబర్ 2025 | పేజీలు : 03




ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు

## ఆసరాను అందించాలి

- నిర్మాణాల పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయండి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ :** దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయిలో అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై హౌసింగ్ పీడీ, మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓ, ఎంపీఓ, ఇంజనీరింగ్ అధికారులతో గురువారం కలెక్టర్ గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. దశల వారీగా నిర్మాణాలు అవుతున్న ఇందిరమ్మ ఇళ్ల ఫోటోలను త్వరగా ఆన్లైన్ లో నమోదు చేసి.. లబ్ధిదారులకు బిల్లులు వచ్చేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం లో భాగంగా గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల జాబితాను గ్రామ స్థాయిలో పరిశీలన అధికారులని నియమించి మరోసారి ఆ జాబితాను క్షుణ్ణం గా పరిశీలించి ధ్రువీకరించాలన్నారు.

### పత్తిని సీసీఐకే విక్రయించండి

పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని, మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మీద అదనపు కలెక్టర్ బెన్ష లోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మార్కెటింగ్, వ్యవసాయ, ఫైర్, విద్యుత్, జీన్నింగ్ మిల్ యాజమాన్యం వారితో గురువారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా లో మొత్తం 1,26,119.35 ఎకరాల్లో పత్తి సాగు అయ్యిందని, 1,38,731.285 టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారన్నారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సబిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఝాన్సీ, గణేష్, ట్రాన్స్ పోర్ట్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి కాటన్ పర్చేసింగ్ అధికారులు నర్సిరెడ్డి, తిరుపతి రెడ్డి, జనగామ, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కార్యదర్శులు జీవన్ కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.



శ్రీశైలం మల్లన్న సన్నిధిలో..

# ప్రధాని నరేంద్ర మోడీ



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం శ్రీభ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొని స్వామివారి సేవలో పునీతులయ్యారు. ప్రధానికి వారు ప్రత్యేక కానుకను బహుకరించారు.

నా ఇబ్బందులన్నీ

## చెప్పేశా..

- మీడియాతో మంత్రి కొండా సురేఖ


2 లో





## దశదిన కర్మ

తేది : 08-10-2025 బుధవారం బహుళ పాడ్యమి రోజున మా తండ్రి గారైన శ్రీ గూడూరు నాగరాజు గారు స్వర్గస్థులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము. తేది 17-10-2025 శుక్రవారం ఏకాదశి రోజున దశదిన కర్మ జరుపబడును. కావున తామెల్లరూ విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మనవి.



కీ॥శే॥ గూడూరు నాగరాజు గారు

జననం: 16-01-1972 మరణం: 08-10-2025

మధ్యాహ్నం 01:00 గం॥లకు సహపంక్తి భోజనం

కార్య స్థలము : మా స్వగృహం గుడివాడ చౌరస్తా, పాలకుర్తి, జనగామ.

ఇట్లు

కుమారుడు: తనుజ్, కూతురు: యశస్విని

భార్య: లావణ్య (అశ్విని), తల్లి: తార

తమ్ముళ్ళు-మరదలు: గూడూరు నిరంజన్-మౌనిక గూడూరు లెనిన్.

అక్కలు-బావలు : రాపర్తి కవిత-శ్రీనివాస్, సంగ వాణి-వెంకటేశ్వర్లు

Cell:7396527275, 7995627275, 7702098024, 9849491179





# నేషనల్ ఓపెన్ అండర్ 23 అథ్లెటిక్స్ పోటీలు

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో గురువారం 5వ నేషనల్ ఓపెన్ అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ఖేలో ఇండియా-2026 క్రీడలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. 2036లో భారత్‌లో జరగనున్న ఒలింపిక్స్



క్రీడల్లో కొన్ని గేమ్స్ తెలంగాణలో నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియాన్ని క్రీడాకారులకు అనువుగా అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 945 మంది మహిళా అథ్లెటిక్స్ పాల్గొంటుండగా, వారిలో 20 మంది తెలంగాణకు చెందినవారని ఎంపీ పేర్కొన్నారు. రాష్ట్ర అథ్లెటిక్స్ చైర్మన్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మేయర్ గుండు సుధారాణి, గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, క్రీడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్ కేంద్రం లేక అవస్థలు

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** మహబూబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి పథకానికి ఆధార్ కార్డు తప్పనిసరి. ఆధార్ కార్డులో ఆంధ్రప్రదేశ్ పేరుతో చిరునామా ఉన్న ప్రజలకు ఉచిత ప్రయాణంలో ఇబ్బందులు తప్పడం లేదు. కార్డుల నవీకరణ లేక ఎన్నో పథకాలకు దరఖాస్తు చేసుకోలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. గతంలో తహసిల్దార్ కార్యాలయంలో ఒక ఆధార్ కేంద్రం ఉన్నప్పటికీని పలు కారణాలతో మూతపడింది. అప్పటినుండి ఆధార్ కేంద్రం లేకపోవడంతో మండలంలోని చుట్టుపక్క గ్రామాల ప్రజలు పక్కన ఉన్న తొర్రూర్ పట్టణ కేంద్రానికి రోజులు తరబడి తిరగాల్సి వస్తుందని డబ్బు సమయం వృధా అవుతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాన్ని నెలకొల్పాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# హసన్‌పర్తి పీఎస్‌ను పరిశీలించిన వరంగల్ సీపీ




**పాలకుర్తి వాణి, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను తొలి సారిగా సందర్శించారు. కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, హసన్ పర్తి ఇన్స్ స్పెక్టర్ చేరాలు పోలీస్ కమిషనర్ కు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ పరిధిలో లోని గ్రామాలు, ఎలాంటి ఫిర్యాదులు అధికంగా నమోదవుతాయి, నేరాల నేరాల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలు, రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తుల వివరాలతో పాటు స్టేషన్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై సీపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. హన్మకొండ కరీంనగర్ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకుంటున్న చర్యలపై సీపీ ఆరా తీశారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌లోనే డెలివరీలు చేయండి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రభుత్వ ఆసుపత్రుల మీద ప్రజలకు ఎంతో నమ్మకం ఉంటుందని, దాన్ని కాపాడుకునే విధంగా వైద్య అధికారులు సేవాలాందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. వైద్య సేవలకు సంబంధించిన వివిధ అంశాలు, పీహెచ్ సిల వారీగా జిల్లా వైద్య అధికారి, అన్ని పీహెచ్‌సీ ల మెడికల్ అధికారులు, సూపరవైజర్లతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించారు. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. కె.మల్లిఖార్జున రావు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, రిపోర్టింగ్ సూపర్వైజర్లు హాజరయ్యారు.

# ఆహార పొట్లాల పంపిణీ

**పాలకుర్తి వాణి, జనగామ టౌన్ :** లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం ఆధ్యర్యం లో ఆహారపొట్లాల పంపిణి గురువారం చేపట్టారు. స్థానిక రైల్వే స్టేషన్ దగ్గర లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు లయన్ బండ బిక్షపతి అధ్యక్షతన వారి కుమారుడు బండ శ్రీరామ్ పుట్టిన రోజున 50 ఆహారపొట్లాలు పంపిణి చేశారు. పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ శ్రీరామ్ శ్రీనివాస్ 40 సారి రక్త దానం చేశారు. ముఖ్య అతిధిగా జోన్ ఛైర్మెన్ లయన్ బైరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అన్నం పరబ్రహ్మ స్వరూపం, ఏది లోపించినా బ్రతకగలం, కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేమన్నారు. పూర్వ రీజియన్ ఛైర్మెన్ ఏనుగు నర్సి రెడ్డి, క్లబ్ కోశాదికారి దాసరి సుమన్, సూర్యారావు రాజు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి : శ్వేత



**పాలకుర్తి వాణి, నర్మెట్ట :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నల్లనాగుల శ్వేత అన్నారు. మండలంలోని వెల్దండ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తో కలిసి గురువారం ఆమె ప్రారంభించారు. చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగా భూపాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు పెద్దమాతరి నర్సింలు, నాయకులు మంకెన మోహన్ రెడ్డి, ఏలూరి మధు, భూపతి రెడ్డి, భైరగొని మనోహర్, బుసి మోహన్ రెడ్డి, ఐకెపి కేంద్ర నిర్వాహకులు బైరగోని మంజుల, కళ్యాణం యాదలక్ష్మి, చంద్రకళ, సిబ్బంది పాల్గొన్నారు.

# నా ఇబ్బందులన్నీ చెప్పేశా..

## ■ మంత్రి కొండా సురేఖ



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తోటి మంత్రులతో వివాదం, తాజా పరిణామాలపై మంత్రి కొండా సురేఖ, కూతురు సుస్మితతో కలిసి ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో భేటీ అయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు కొనసాగిన ఈ సమావేశంలో మంత్రి కొండా సురేఖ తనపై జరగుతోన్న కుట్రలను వివరించినట్లుగా తెలుస్తోంది. తనను, కుటుంబాన్ని, తన మనుషులను ఎవరెవరు ఎలా ఇబ్బందులు పెడుతున్నారో ఏకరువు పెట్టినట్లుగా సమాచారం. బీసీ మహిళలను అయిన తనను ఎన్ని కష్టాలకు గురి చేస్తున్నారో మీనాక్షికి వివరించి బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెప్పి మంత్రి బయటకు వచ్చినట్లుగా తెలుస్తోంది. భేటీ అనంతరం మంత్రి కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ.. తోటి మంత్రులతో తాను పడుతోన్న ఇబ్బందులు, ఆలోచనలు మీనాక్షి నటరాజన్ కు తెలిపానని అన్నారు.




# అమ్మ దయ ఉంటే.. అన్నీ ఉన్నట్లే..

## ▪ అమ్మ వారి ఆశీస్సులు ఉండాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం గూడూరు ఆర్యవైశ్య భవనం లో కొలువుదీరిన ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పాలకుర్తి, గూడూరు ఆర్యవైశ్య మహిళలు శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో పాటుగా వడిబియ్యం సమర్పించారు. లోకకళ్యాణం కోసం అష్ట ఐశ్వర్య ఆయుర్ ఆరోగ్య అందరివి సక్రమంగా ఉండాలని కోరుకుంటూ జై వాసవి మాత జై జై వాసవి మాత అని నినాదాలు చేసుకుంటూ కాలినడక న అమ్మవారి దగ్గరకు వచ్చి వేడుకున్నారు. గూడూరులో పాలకుర్తి రోడ్డు లో ఉన్నటువంటిలక్ష్మీ గణపతి సరస్వతి ఆలయంలో అమ్మవారికి బ్రహ్మచారి అయ్యగారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు ధూప దీప నైవేద్యాలతో అంగరంగ వైభవంగా వడిబియ్య కార్యక్రమం సమర్పించారు. అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ ఉండాలని కోరుకుంటూ గూడూరు ఆర్యవైశ్య అధ్యక్షులు పట్టూరి శ్రీనివాస్, జ్యోతి కోరారు.



# 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలి

## ▪ న్యాయమైన పోరాటానికి సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ మద్దతు రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా డిమాండ్ చేశారు. గురువారం పాలకుర్తిలో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమేష్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపకపోవడం ద్రోహమైన చర్యగా అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం బిల్లులను ఆమోదించకపోవడం వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. 42 శాతం పై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో రాష్ట్రంలో రిజర్వేషన్ అమలుకై ఉద్యమాలు వస్తున్నాయని, వాటికి సంపూర్ణ మద్దతు తమ పార్టీ తెలియజేస్తుందని ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ పై పాల్గవర్గ పార్టీలకు చిత్తశుద్ధి లేదని తీవ్రంగా విమర్శించారు. బిసి రిజర్వేషన్లు 42 శాతం అమలుపై రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, పార్లమెంట్లో చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 18న చేపట్టిన రాష్ట్ర బంద్ కు సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ మద్దతు తెలియజేస్తుందని ఆయన తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు అనంతోజు రజిత, జీడి సోమయ్య, మండల కార్యదర్శి కొనకటి కలింగ రాజు, నాయకులు తూర్పాటి సారయ్య, గాదేపాక బాబు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బంద్‌కు మావోయిస్టుల మద్దతు

**బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్**


**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనలో భాగంగా ఈ నెల 18న జరగబోవు తెలంగాణ రాష్ట్ర బందును జయప్రదం చేయాలని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ కోరారు. కరుడు కట్టిన మనువాద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాప్రతినిధులు కలసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. బి.సి బంద్‌కు మద్దతునిస్తూ ఆయన ఓ లేఖను విడుదల చేశారు. అన్ని పార్టీలు, సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఐక్యమై ఆరెస్సెస్, బీజేపీ మనువాదులకు వ్యతిరేకంగా గట్టి ప్రజాందోళనను చేపట్టాలని లేఖలో పేర్కొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

## ▪ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తపంగా వరి ధాన్యం దిగుబడి పెరగడంతో ధర తగ్గుతుందని అన్నారు. దేశంలో ఎక్కడ ఏ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడం లేదని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ప్రభుత్వం నష్టాన్ని భరిస్తూ,ముందుకు వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు.రైతులు పండించిన ఏ రకమైన వరి పంట నైనా మిల్లర్లు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ధనవంతుల పక్షాన, మిల్లర్ల పక్షాన నేను నిలబడు,రైతుల పక్షాన ఉంటాను.రైతులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో సన్న ధాన్యం అమ్మితే బోనస్ డబ్బులు కూడా ఒక్కసారే జమ అవుతాయని ఆయన పేర్కొన్నారు.






# విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళికలు

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :**

స్టేషన్ ఘనపూర్ గురువారం పట్టణ కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో ఘనపూర్ టౌన్, శివునిపల్లి సెక్షన్ల విద్యుత్ సిబ్బందితో సమీక్షా సమావేశం డిఈ ఆపరేషన్ ఘనపూర్ టిజిఎన్పిడిసిఎల్ ఎలిశెట్టి రాంబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అందుకు సిబ్బందిని అప్రమత్తం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ పి.రణధీర్ రెడ్డి, ఏఈలు పి.శంకర్, శివ కుమార్, సబ్ ఇంజనీర్ పి. సాధన, బి.హరిత, ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్, పెద్దిరెడ్డి, కాల్రామ్, వాసం శ్రీధర్, గబ్బెట సుధాకర్, అల్లం సదన్, అన్వర్ పాషా, నాగరాజు, కుంబం రాము, అల్లావుల రాము, అశోక్, గుర్రం రాజు, సురేష్ పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341